విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 26, ఏప్రిల్ 2023

రైతుల అబివృద్ధే సొసైటీ లక్ష్యం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రైతులు వ్యవసాయ రంగంలో రాణించేందుకు వ్యవసాయ సహకార సంఘం ద్వారా రుణాలు అందించేందుకు అన్ని రకాలుగా సహకరిస్తుందని సొసైటీ అధ్యక్షులు లింగారెడ్డి, సెక్రెటరీ నాగరాజులు తెలిపారు. మండలంలోని శ్రీధరఘట్ట సొసైటీలో మంగళవారం రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు 2020-21 సంవత్సరానికి రూ. 3.10 కోట్లు రుణాలిచ్చామని, ఇందులో సకాలంలో రుణాలు కట్టిన 193 మంది రైతులకు పావలా వడ్డీ వర్తించిందని తెలిపారు. రైతులు చంద్రారెడ్డి, యోగి, రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ తిమ్మప్ప రెండు రోజుల క్రితం మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో ఆకుటుంబానికి తోటి ఆటో డ్రైవర్లు చేయూత అందించారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తోటి డ్రైవర్ల నుంచి సేకరించిన రూ.28 వేలు నగదును మంగళవారం మృతుడి తల్లి గౌరమ్మకు అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమతో పాటు ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తూ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందడంతో ఆకుటుంబానికి తమవంతుగా సహాయం చేసినట్లు తెలిపారు. యూనియన్ అధ్యక్షుడు మల్లికార్జున, ఉపాధ్యక్షుడు ఆటో సీనా,సభ్యులు యూనిస్, రాజు, భోగేష్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి

విశాలాంధ్ర-గుమ్మఘట్ట: మండలంలోని కెపి కుంట గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం గొల్ల వన్నూరు స్వామి(21) పిడుగుపాటుకు మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం సాయంత్రం గ్రామ సమీపంలో గొర్రెలు కాస్తుండగా ఒక్కసారిగా పిడుగు పడటంతో వన్నూరు స్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కనే ఉన్న గొర్రెలకు మృతుడి తల్లికి కూడా ఎటువంటి ప్రమాదం కాలేదని తెలిపారు. మృతుని కుటుంబంతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

జనసేన కార్యకర్తలు ఇద్దరు మృతి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రానికి చెందిన జనసేన యువ కార్యకర్త నవీన్ (30) గత కొన్ని రోజులుగా హైదరాబాద్ ఆసుపత్రికి లో చికిత్స పొందుతూ సోమవారం పరిస్థితి విషయంగా ఉండటంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. నవీన్ మృతి పట్ల జనసేన జిల్లా కార్యదర్శి గౌతమ్, మండల అధ్యక్షులు గోపాల్, చంద్రశేఖర్, కేశవ్, నాగేష్, సుధీర్, జనసేన పార్టీ, టిడిపి నాయకులు గ్రామస్తులు నివాళులర్పించారు. అలాగే విడపనకల్లు మండలం పాల్తూరు స్టేషన్ పరిధిలోని కరకముక్కుల గ్రామానికి చెందిన కురుబ షేక్షావలి మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కరకముక్కల గ్రామానికి చెందిన కురుబ షేక్షావలి గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో రాడ్ వేసుకోవడంతో అందుకు రెండు లక్షల దాకా అప్పు చేశారు. అలాగే తన కుటుంబ సభ్యులు కూడా మూడు లక్షల వరకు అప్పులు వచ్చినట్లు మొత్తం 6 లక్షల వరకు అప్పులు రావడంతో అప్పు తీర్చలేని స్థితిలో ఉండటంతో జీవితం పై విరక్తి చెంది మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నట్లు పాల్తూరు పోలీసులు తెలిపారు.

అభివృద్ధి దిశగా గ్రామ పంచాయతీ

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని గడేకల్ గ్రామపంచాయతీలకీ ఫ్రెండ్లీ చైల్డ్ లైన్ లో భాగంగా ఉత్తమ గ్రామపంచాయితీ కి ఉత్తమ ప్రతిభ కనపరిచ్చినందుకు గాను ఉత్తమ పంచాయతీ అవార్డు వచ్చింది. ఈ అవార్డును జిల్లా చెర్పర్సన్ గిరిజమ్మ జిల్లా పరిషత్ సీఈవో భాస్కర్ రెడ్డి చేతులమీదుగా గ్రామ పంచాయతీ సర్పంచ్ సుశీల, పంచాయతీ కార్యదర్శి సోమయ్య అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సుశీల, పంచాయతీ కార్యదర్శి సోమయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి మరింత ముందుకు దిశగా అడుగులు వేస్తోంది అని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవి శ్రీనివాసులు, ఎంపిపి కరణం పుష్పవతి భీంరెడ్డి, జడ్పీటీసీ హనుమంతు, కన్వీనర్ బసన్న, జేసిఎస్ కన్వీనర్ భరత్ రెడ్డి, సర్పంచులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

29న జూనియర్ సాఫ్ట్‌బాల్ ఎంపికలు

విశాలాంధ్ర-రాప్తాడు: అనంతపురం ఆర్డీటీ క్రీడామైదానంలో ఈనెల 29వ తేదీన ఉదయం తొమ్మిది గంటలకు జూనియర్ సాఫ్ట్బాల్ పురుషుల, మహిళల జట్ల ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు ఏపీ సాఫ్టుబాల్ సీఈఓ సి.వెంకటేసులు మంగళవారం తెలిపారు. ఈ ఎంపికలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులు 01-01-2006 ఆపైన జన్మించిన వారు అర్హులన్నారు. ఎంపికైన క్రీడాకారులు అన్నమయ్య జిల్లాలో 26 నుండి 28వ తేదీ వరకు జరిగనున్న 10వ జూనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారన్నారు. ముఖ్యఅతిథులుగా సాఫ్టుబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. శశిభూషణ్, అసోసియేషన్ ప్రధానకార్యదర్శి నాగేంద్ర, అనంతపురం జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ నాయకులు పాల్గొంటారన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుట్టు మిషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహల్: కుట్టు మిషన్ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎం సురేఖ, ఎంపీపీ పద్మచంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శ్రీధర్ ఘట్ట గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ పనులు కు వంటగదిలకు పరిమితం కాకుండా చేతివృత్తులలో కూడా రాణించే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ ఇచ్చేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సర్పంచ్ యోగేశ్వర్ రెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు లింగారెడ్డిలు మహిళలకు భరోసా ఇచ్చారు. గ్రామంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో 32 రకాల కుట్లు శిక్షణ ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కుట్టు మిషన్లో శిక్షణ కార్యక్రమానికి 44 మంది మొదటి శిక్షణ కార్యక్రమంలో ఎంపికైనట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళల అభివృద్ధికి వారు దాతలు ముందుకు రావడం అభినందనీయమని మహిళలు ఉన్నారు. మహిళలు కుట్టుమిషన్లు బాగా రాణిస్తే దినసరి ఖర్చులు కు అభివృద్ధి చెందుతాలున్నారు. మాజీ చెరువు సంఘం అధ్యక్షులు చోటా వెంకటరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

సేవా గుణాన్ని పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

విశాలాంధ్ర-ఉరవకొండ : విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలని ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఆశ్రఫ్ అలీ, త్రిబుల్ ఈ శాఖధిపతి వై.సురేష్ బాబు అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో 45 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారం రోజులు పాటు నిర్వహించే సేవా కార్యక్రమాల క్యాంపును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామా జిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేలా చేసి దేశభక్తిని, సేవా గుణాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ఎన్ఎస్ఎస్ ఏర్పాటైందన్నారు. విద్యా ర్థుల కర్తవ్యాలను గుర్తు చేస్తూ విద్యను అభ్యసిం చడమే కాకుండా సామాజిక సేవ ద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నదే లక్ష్యం అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, జాతీయ సమైక్య త, లౌకిక, సామ్యవాద భావాలు, ప్రతీ ఒక్కరిలో పెంపొందింపజేయాలని అన్నారు. సమాజంపై అవగాహన ఏర్పరచుకోవడం, సమస్యలకు పరి ష్కార మార్గాలు వెతకడం, వాటి నివారణకు కృషి చేయడం పౌరుని బాధ్యతలు పెంపొందించ డంలోను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కృషి చేయాల న్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చిన్న ముస్తూరు నుంచి పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహణ ఏర్పాటుకు సహకరించిన జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ సెల్ కు కళాశాల సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేష్ నాయక్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 53 కోట్ల మంజూరు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం పరిధిలో కూడేరు మీదుగా అనంతపురం- రాయదుర్గం వయా జయపురం, బూదగుమ్మ, రామ సాగరం క్రాస్ రోడ్డు కు వెళ్లి రహదారిలో ఉన్న పిఏ బిఆర్ బ్యాక్ వాటర్ ప్రవాహం పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 53 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే అనేక గ్రామాల ప్రజలకు సౌకర్యార్థంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా 25 కిలోమీటర్ల దూరం కూడా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల అనేక రోజుల కలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిష్కరించడం జరిగిందన్నారు త్వరలోనే ఈ బ్రిడ్జి నిర్మాణ పనులకు టెండర్లు నిర్వహించి పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్సీ శివరామిరెడ్డి కృషి చేయడం వల్ల ఆ గ్రామాల ప్రజలతోపాటు వైసీపీ నాయకులు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఎం సభకు సర్వం సిద్ధం

జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి

విశాలాంధ్ర-బ్యూరోఅనంతపురము: నార్పలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి పేర్కొన్నారు. మంగళ వారం సాయంత్రం నార్పలలోని హెలిప్యాడ్ నుండి సభాప్రాంగణం వరకుసీఎం కాన్వాయ్ ట్రయల్ రన్ ను ఎస్పీ తో కలిసి జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు.సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను సంబంధిత ఇంచార్జి అధికారులతో కలిసి మరోసారి పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు జారీ చేశారు.వసతి దీవెన లబ్ధిదారులు, తల్లిదండ్రుల కోసం సభా ప్రాంగణంలో 38 గ్యాలరీలు ఏర్పాటు చేశామన్నారు. లబ్ధిదారులకు త్రాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలను చూసేందుకు తగినంత సిబ్బందిని నియమించామన్నారు. పార్కింగ్,బ్యారికేడింగ్, తదితర ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతపురము రేంజ్ డిఐజి ఆర్.ఎన్. అమ్మిరెడ్డి,ఎస్పీ కంచి శ్రీనివాస రావు, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ లతో బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తలసిల రఘురాం,రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, ఆర్డీవోలు మధుసూదన్, నిశాంత్ రెడ్డి, జె.రవీంద్ర, ఆర్ అండ్ బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డీపీఓ ప్రభాకర్ రావు, హౌసింగ్ పీడీ కేశవ నాయుడు, డ్వామాపిడి వేణు గోపాల్ రెడ్డి, జెడ్పి సీఈవో భాస్కర్ రెడ్డి, ఏపీఎస్పీడీ సీఎల్ ఎస్ ఈ సురేంద్ర, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర రెడ్డి,డి ఆర్ డిఏ పీడీ నరసింహా రెడ్డి,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: స్థానిక బెల్లారి రోడ్డులోని టీసీపీసీ కాంపౌండ్ నందు విభిన్న ప్రతిభావంతులు మరియి వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమిలు పాల్గొన్నారు. నియోజక వర్గానికి పది మంది చొప్పున జిల్లాలో మొత్తం 80 లబ్ధిదారులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉషా శ్రీ చరణ్ మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. లబ్ధిదారుల్లో 50 శాతం మంది మహిళలేనన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు నూటికి నూరు శాతం న్యాయం చేసిందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ ఇంటి వద్దనే రూ.3,000 పింఛన్ అందిస్తోందన్నారు. విభిన్న ప్రతిభావంతుల చట్టం, 2016 ను రాష్ట్రంలో అమలు చేసి సమాన అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 4 శాతం రిజర్వేషన్ కల్పించడంతో బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు. వికలాంగుల సాధికారత కోసం జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నామన్నారు. జిల్లాలో అంధుల పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు సైతం మిగిలిన వాళ్లలాగా అవకాశాలు పొందేందుకు, వనరులు వినియోగించుకునేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. విభిన్న ప్రతిభావంతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సౌకర్యవంతంగా ఉండే విధంగా ట్రై సైకిళ్లను డిజైన్ చేయించామన్నారు. వికలాంగుల సమస్యలు పరిష్కరించేందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అంగ వైకల్యం ఉన్నప్పటికీ మానసికంగా దృఢంగా ఉంటే ఏదైనా సాధించగలమని జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు , వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, ఏడీసీసీ బ్యాంకు చైర్ పర్సన్ లిఖిత, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ రసూల్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మోదీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి

ప్రజలకు పిలుపునిచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ

విశాలాంధ్ర అనంతపురం అర్బన్: ప్రధాని మోదీని గద్దె దింపాలని దేశాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిస్తూ సీపీఐ సీపీఎం ఉభయ కమ్యునిస్టు పార్టీలు ఈనెల 14 నుండి 30 వరకు దేశ వ్యాప్తంగా నిరసనలు, ప్రచార భేరి కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే.అందులో భాగంగా మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఉమ్మడి కమ్యునిస్టు పార్టీలు భారీ బహిరంగ సభ నిర్వహించాయి.సిపిఐ సీపీఎం నగర కార్యదర్శులు శ్రీరాములు, రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాబూరావ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, సీపీఎం రాష్ట్ర నాయకుడు ఓబులు, సీపీఐ సీపీఎం జిల్లా కార్యదర్శులు జాఫర్,రాంభూపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ భారత దేశానికి నరేంద్ర మోదీ మరోసారి ప్రధాన మంత్రి అయితే దేశంలో ప్రజాస్వామ్యానికి మనుగడ ఉండదన్నారు. బీజేపీ ఆర్ ఎస్ ఎస్ కు భారత రాజ్యాంగంపై నమ్మకం లేదని 1950 జనవరి 26 న అది అమలైన రోజే వారు వ్యతిరేకించారన్నారు.బీజేపీ అదికారంలోకి వచ్చాక దేశంలో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయన్నారు.9 ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రధాని మోదీ దేశానికి ఏమి చేశాడో చెప్పాలన్నారు.70 ఏళ్ళ భారత దేశ చరిత్రలో 2014 వరకు ఉన్న ప్రధాన మంత్రులు 47 లక్షల కోట్లు అప్పు చేస్తే నరేంద్ర మోదీ అదికారంలోకి వచ్చాక కేవలం 9 ఏళ్ళలో 150 లక్షలకు పెరిగిందని విచారం వ్యక్తంచేశారు. ప్రధాని మోదీ దేశాన్ని అప్పుల్లో ముంచేశాడని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రెండేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన మోదీ కనీసం వారి ఆత్మహత్యలు నిలువరించలేకపోయాడన్నారు. ప్రధాని మోదీ ప్రజలకు చేసిందేమీ లేదని అదానీ అంబానీ లకు దేశాన్ని దోచిపెట్టాడని విమర్శించారు.2024 లో మోదీ ని గద్దె దింపాలని దేశాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.రాష్ట్రంలో జగన్ అధికారలోకి వచ్చి 4 ఏళ్లు గడుస్తున్నా రాష్ట్రాభివృద్ధి ఇసుమంతైనా జరగలేదన్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని దివాళా తీస్తున్నాడని ఇప్పటివరకు 9 లక్షల 50 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ బొంబాయి వెళ్ళి అప్పు తెస్తేనే రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇస్తారన్నారు. సీఎం జగన్ బాబాయ్ హత్య ఎవరు చేశారో ఆయనకు తెలుసని అయినా నాలుగేళ్లుగా సీబీఐ విచారణ కొనసాగుతూనే ఉందన్నారు. సీఎం జగన్ రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తున్నాడని చిత్తూరు జిల్లా అమర్ రాజా ఫ్యాక్టరీకి 10 వేల కోట్లు డిమాండ్ చేయడంతో ఫ్యాక్టరీ తెలంగాణకు వెళ్లిపోయిందన్నారు. కీయా అనుబంధ పరిశ్రమలు రాకుండా పోయాయని విచారం వ్యక్తంచేశారు. ఆక్రమంలోనే రాప్తాడు ఎమ్మెల్యే జాకీ పరిశ్రమకు 10 కోట్లు డిమాండ్ చేస్తే ఆ పరిశ్రమ కూడా ప్రక్క రాష్ట్రం వెళ్లిపోయిందన్నారు.రాష్ట్రంలో 35 శాతం మంది చదువుకున్న వారికి ఉద్యోగాలు లేవన్నారు. వారానికి ఒకసారి సీఎం జగన్ విమానంలో ఢిల్లీకి వెళ్ళడమే గాని ఇసుమంతైనా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు తీసుకు రాలేక పోయాడని, కడప స్టీల్ ఫ్యాక్టరీ కట్టలేక పోయాడని ఏకరువు పెట్టారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం 32 మంది బలిదానమయ్యారని ఆనాటి కమ్యునిస్టు ప్రజా ప్రతినిధులు తరిమెల నాగిరెడ్డి, ఆదినారాయనరెడ్డి విశాఖ ఉక్కు కోసం రాజీనామాలు చేసి పోరాడారని గుర్తు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే అటు దేశం ఇటు రాష్ట్ర రాజకీయాల్లో మార్పు రావాలన్నారు. సీఎం జగన్ పై 12 కేసులు ఉన్నాయని బెయిల్ రద్దయితే ఆయన ఎక్కడ ఉంటాడో తెలుసుకోవాలన్నారు. అలాంటి పరిస్థితుల్లో నువ్వే మాభవిషత్ అని వైసీపీ నాయకులు చంకన బ్యాగులు తగలేసుకొని ఇంటింటికి స్టిక్కర్లు అంటించడం చూస్తుంటే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. దళితులు గిరిజనులు మైనారిటీల పట్ల సీఎం జగన్ కర్కశంగా వ్యవహరిస్తున్నాడని సొంత జిల్లా కడపలో డాక్టర్ అచ్చన్న ను హత్య చేస్తే కనీసం ఖండించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని హత్యలు చేసిన హంతకులు వారితో కుమ్మక్కై రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ వైసిపి పతనానికి అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ప్రజల పక్షాన పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, సీపీఎం జిల్లా నాయకుడు నల్లప్ప, ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

వేసవిలో రక్త కొరత తీర్చేందుకు యువత ముందుకు రావాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: పాత వూరు తాడిపత్రి బస్టాండ్ వద్ద నిర్మించిన నూతన రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ వారి సహకారముతో ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్, రెడ్ క్రిసెంట్ వారి ద్వారా జిల్లా రెడ్ క్రాస్ కు సమకూర్చుకున్న 6.5 లక్షల విలువ కలిగిన నూతన డీప్ ఫ్రీజర్ మరియు 8.7 లక్షల విలువైన ఎలీసా పరికరములు జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ ప్రారంభించారు. ఈ సందర్భముగా జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి నాణ్యతతో కూడిన రక్తం సరయిన సమయంలో అందించటం చాలా అవసరం అని నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడే రెడ్ క్రాస్ వంటి సంస్థలు ఈ దిశగా కృషి చేయటం హర్షణీయం అని అన్నారు. వేసవిలో రక్త కొరత తీర్చటానికి యువత, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ ఛైర్పర్సన్ కాపు భారతి మాట్లాడుతూ నూతన రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ భవన్ గతంలోనే ప్రారంభించినప్పటికి నిధుల కొరతతో కార్యకలాపాలు కొనసాగించలేకపోయామని, జిల్లా కలెక్టర్ వారి చొరవతో సప్తగిరి క్యాంపర్ వంటి దాతల సహకారముతో నిధులు సమకూర్చి ఇక నుంచి రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కార్యకలాపాలు పాత వూరు, తాడిపత్రి బస్టాండ్ వద్ద నిర్మించిన నూతన రెడ్ క్రాస్ భవనం నుంచి కొనసాగిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ భవన శుభ్రతలో తన వంతు సహాయంగా పాలుపంచుకున్న ఎస్ ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాల లో యువత తన వంతు సాయం చేయాలని, రెడ్ క్రాస్ సంస్థ తరపున నాణ్యమైన రక్తాన్ని అందించేందుకు మరిన్ని పరికరములు సమకూర్చుకోవాలి వుందని దానికి దాతలు ముందుకురావాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యక్రమములో సహకారం అందించిన అధికారులకు, దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో సప్తగిరి క్యాంపర్ వైస్ ప్రెసిడెంట్ యు. హనీఫ్ , సూపరింటెండెంట్ ఇంజనీర్ ఏ పి ఎస్ పి డి ఈ ఎల్ సురేంద్ర , జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ ప్రభాకర రెడ్డి , డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న , రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ డాక్టర్ మనోరంజాన్ రెడ్డి , ఎం సి మెంబర్ ఆలంబన జనార్దన్ , ప్రొఫ్ డాక్టర్ గీతా బాల , నాగరాజు , మహాలక్ష్మి సిల్క్ హౌజ్ బబ్లూ, బద్రి , సీనియర్ మెడికల్ ఆఫీసర్ మరియు ఓ ఎస్ డి డాక్టర్ లక్ష్మణ ప్రసాద్ , బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ గౌడ్ , రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా సభ్యుడిగా పెద్దన్న

విశాలాంధ్ర-కూడేరు: ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికలాంగుల హక్కుల సంరక్షణ సమితి జిల్లా సభ్యుడిగా ఓ. పెద్దన్నను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రైట్స్ ఆఫ్ పర్సన్స్ డిసిబిలిటేస్ ఆక్ట్ 2016 మరియు ఎపి రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్ రూల్స్ 2013 ,కాన్స్టిట్యూషన్ ఆఫ్ డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ ఆన్ డిజనిలిటీ అండర్ సెక్షన్ 72 మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వానికి నివేదికలు అంద చేస్తామని, అదే సందర్భంలో సరైన సూచనలు సలహాలు అందచేసి వికలాంగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా కలెక్టర్ తోపాటు వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ.రసూల్ కు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు.

మలేరియా రహిత సమాజ స్థాపనకు కృషి చేయండి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని కొట్టలపల్లి, విడవనకల్, గడేకల్ గ్రామంలో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, సచివాలయ అధికారులు, వైసిపి నాయకులు మరియు వాలంటీర్ల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించి, గ్రామంలోనే ప్రజలకు మలేరియాపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరణం భీమిరెడ్డి, వైద్య సిబ్బంది సుగుణ, పర్హాన్, సెక్రెటరీ సోమయ్య, శిల్ప, వైసిపి నాయకులు ఉమాశంకర్, మాధవరెడ్డి, రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

అనంతపురం వైద్యం: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం కురుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా మలేరియా అధికారి ఓబులు అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో డి. ఓబులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి శుక్రవారం డ్రై డే' ఫ్రైడే కార్యక్రమంను ఆరోగ్య శాఖ సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించడం వల్ల దోమల పెరుగుదలను అరికట్టి మలేరియా మరణాలను తగించవచ్చని తెలిపారు. అలాగే 2030 సంవత్సరం నాటికి మలేరియా ను పూర్తి నిర్మూలన ప్రభుత్వ లక్ష్యమని దీనిని సాధించటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. సహాయ మలేరియా అధికారి కే. సత్యనారాయణ దోమల జీవిత చక్రం గురించి వివరించి వాటి నివారణ చర్యల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. సంధ్యా రాణి, డా. గణేష్, ఎం పి హెచ్ ఈ ఓ రవీంద్రారెడ్డి, పి హెచ్ ఈ పద్మావతి, ఆరోగ్యపర్యవేక్షకురాలు భారతి, ఆరోగ్యకార్యకర్త సుధారాణి,కస్తూరి బా గాంధీ బాలికల వైద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నర్మదా,అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సూపర్ వైజర్ నూర్ బాషా, శేఖర్ పాల్గొన్నారు.

తాడపత్రి: పెద్దపప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, సచివాలయాలలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని, అవగాహన సదస్సు, ర్యాలీలు నిర్వహించామని డాక్టర్ ఏ .కళ్యాణ కుమార్, డాక్టర్ ఎస్. ఉషారాణి చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు ఉత్పత్తి కాకుండా నివారించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా పరిరక్షించబడతారన్నారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధకాలు, మెదడువాపు, విష జ్వరాలు తదితర వ్యాధులు వ్యాపిస్తాయి. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు కమ్యూనిటీ హెల్త్ అధికారి భారతి హెల్త్ సూపర్వైజర్స్ చిన్న కంబయ్య, లక్ష్మీ కుమారి, నాగరత్నాలు హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ , శరత్ ల్యాబ్ టెక్నీషియన్ శివరాజ్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య, పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 26, ఏప్రిల్ 2023

అభివృద్ధిపై చర్చకు సిద్ధం

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం మంగళవారం నిర్వహించి పెనుకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాములో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియచేస్తూ స్థానిక శాసనసభ్యుడు శంకర్ నారాయణ పై ధ్వజమెత్తారు. ఆయన గతంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి వివరించ సాగారు. నియోజకవర్గములో ఎవరు అభివృద్ధి చేసారో ప్రజలకు తెలుసు, నువ్వు ప్రభుత్వము నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేయలేని అసమర్ధుడు నువ్వు. మేము చేసిన అభివృద్ధికి తార్కాణం ఒకటి పెనుకొండలో దక్షిణ కొరియాకు చెందినటువంటి 13000 వేల కోట్ల రూపాయలతో "కియా కార్ల" పరిశ్రమను తెచ్చిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదినీ గుర్తు చేసారు. గొల్లపల్లి రిజర్వాయర్కు రాజశేఖర్ రెడ్డి వెచ్చించిన 9 కోట్లు అప్పటి కాంట్రాక్టర్లు మొత్తం నాకేసి, మిగతా పనులను ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వదిలేశారు. జి వి పి నాయుడు, చిన్నప్పయ్య, సర్పంచ్ శ్రీనివాసులు, రఘువీర చౌదరి, హరీష్ రొద్దం మురళి, వెంకటేష్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బయన్న డిమాండ్ చేశారు. మంగళవారం పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం ముందు ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బయన్న మాట్లాడుతూ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించాలన్నారు. 11వ పి ఆర్ సి ప్రతిపాదించిన స్కేల్స్ ను బయటపెట్టాలన్నారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏల అరియర్స్‌ను వెంటనే చెల్లించాలని, పి ఆర్ సి అరియర్స్ ను చెల్లించాలన్నారు. 12వ పేరివిజన్ కమిషన్ వెంటనే నియమించాలన్నారు. పెండింగ్ లో ఉన్న మూడు కొత్త డీఏ ల ను విడుదల చేయాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ చేసి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాలన్నారు. కొత్త జిల్లా కేంద్రాలలో 16 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలన్నారు. ఏపీ జెఏసి చైర్మన్ మైనుద్దీన్, సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేష్, మున్సిపల్ నాయకులు నరసింహులు, ఏఎన్ఎం పరిమళారెడ్డి, ఏపీ ఆర్ ఎస్ ఏ నరసింహులు, ఆర్టీసీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు నాగార్జున్ రెడ్డి, గ్రామపంచాయతీ నాయకులు చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరి మృతి

విశాలాంధ్ర - అగళి : మండలకేంద్రానికి కిలోమీటర్ దూరం లో ని రామనపల్లి కి వెళ్లే దారిలో మల్బరి షెడ్ దగ్గర గొర్రెలు కాస్తున్న కాపరి సిద్దేశ్ (33) విద్యుత్ షాక్ తో మంగళవారం మధ్యాహ్నం మృత్యువాత పడ్డాడు. వివరాలకేళితే ముక్కడం పల్లి, గొల్లహట్టి గ్రామానికి చెందిన సిద్దేశ్ తన గొర్రెలను మేతకోసం తీసుకెళ్లాడు. మల్బరి షెడ్ నుంచి పౌల్ట్రీ ఫారం కు అమర్చిన విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ఉండడం పైగా కొద్దిపాటి వర్షం కూడా పడడం తో అటు గొర్రెలను మేతకోసం తీసుకెళ్లాడు. అసమయంలో కింద అమర్చిన స్టే వైర్ కు గొర్రెల కాపరి సిద్దేశ్ కాలు తాకి షాక్ కు గురైయ్యాడు. వెంటనే అతనిని రోళ్ల ప్రభుత్వాసుపత్రికి తీసుపోయారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యాసిబ్బంది తెలిపారు. దింతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. మృతునికి భార్య తోపాటు ఒక చిన్నారి వుండగా ప్రస్తుతం భార్య గర్భిణీ. ఈమెరకు కుటుంబీకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చెసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహన్ని పోస్టుమార్టం నియమిత్తం మడకశిర కు తరలించారు.

ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని స్మశానం మలుపు వద్ద ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో డ్రైవర్ కుంచెపు మహేష్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడనీ మృతుని బంధువులు తెలిపారు. మృతునికి నాలుగు సంవత్సరముల చిన్నారి దేవిక కలదు. గత నెల క్రితం మృతుని భార్య పార్వతి అనారోగ్యంతో మరణించిందని, తల్లిదండ్రులు లేని ఆ చిన్నారిని చూసి గ్రామస్తులు కన్నీరు మనీరయ్యారు. పోస్ట్ మాష్టం నిమిత్తం మృతున్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైందని పోలీస్ సిబ్బంది తెలిపారు.

మిషన్ వాత్సల్యపై ప్రచారం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పై బిజెపి నాయకులు గంధమనేని నారాయణస్వామి, తలారి గణేష్, సయ్యద్ బాబయ్య, నబి రసూల్, మన్నేనపల్లి రాజు, రామాంజనేయులు, భాష ,తమ ప్రచారాన్ని 23వ వార్డులో సాయి నగర్ లో మంగళవారం కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం పై ఇంటింటా అవగాహన కల్పిస్తూ, తల్లి,తండ్రి లేని పిల్లలకు, విడాకులు తీసుకున్న మహిళల పిల్లలకు, దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న వారికి 18 సంవత్సరాల వరకు ఒక్కొక్కరికి రూ.4,000 ప్రకారం అదేవిధంగా ఇద్దరు ఉన్న పిల్లలు ఉన్న ఎడల రూ .8,000 కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. కావున వార్డు ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ మరి కొంతమందికి తమ ద్వారా ప్రచారం చేయాలని వారు కోరారు.

ఘనంగా శంకర్ జయంతి

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా శంకర్ జయంతి గ్రామోత్సవం నిర్వహిం చారు, ఈ సందర్భంగా ఆది గురువు శంకరాచార్యుల చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథం పై కూర్చుండబెట్టి, మేళ తాళాలు నడుమ పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అర్చకులు మొట్టమడుగు లక్ష్మీ నరసింహ ప్రసాద్, ప్రకాష్ శర్మ, హరి, ప్రకాష్ రావు, మంజునాథ్ బట్ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: బిజెపి ప్రభుత్వ పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, ప్రభుత్వ సంస్థలన్నీ ఏకపక్షంగా అమ్మకానికి పెట్టి దోచిపెడుతున్నారని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం మండలంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగునంపదం-దేశాన్ని కాపాడుదాం!సిపిఎం, సిపిఐ ఏర్పాటుచేసిన ప్రచార బేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగ తొక్కి పేదల ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని ప్రభుత్వాలపై మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్షాలు పోరాటాలు కలుపుతూనే ఉంటాయని తెలిపారు. నేడు చేనేత పరిశ్రమ ఈ ప్రభుత్వాల వల్ల పూర్తిగా దెబ్బతిన్నదని, కుల మత బేధాలు లేకుండా అన్ని వర్గాల వారు చేనేత వృత్తిని ఎంచుకొని తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో చేనేత కార్మికులు ఉపవాసాలు ఉన్న రోజులు ఉన్నాయని, అప్పులు ఎక్కువై, ఎలా బ్రతకాలో తెలియక, అప్పులు తీర్చే లేక మనో వేదనతో, ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చాలా బాధాకరమని తెలిపారు. ఇక గుడ్ మార్నింగ్ పేరిటలో నియోజకవర్గానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసింది ఏమీ లేదని, చేనేతలను, రైతులను ఆదుకున్న పాపాన పోలేదని వారు దుయ్యబట్టారు. ప్రతి కుటుంబానికి 15 లక్షలు వారి ఖాతాలో జమ చేస్తానని చెప్పిన వాగ్దానాలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు?. కేంద్రంలో మోడీ ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి అప్పులు లక్షల్లో ఉన్నాయని, ఆ అప్పులు కూడా ప్రజల మీదే భారం పడుతుందని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణము, అమరావతి రాజధాని నిర్మాణము, రైల్వే జోన్, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ హామీ ఏమైంది? అని వారు ప్రశ్నించారు. దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, లౌకికవాద పరిరక్షణకు తూ ట్లు పొడుస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న మోడీ పాలనపై ప్రజలు కూడా విసుగు చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల చేనేత కార్మికులతో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమయ్య, ఏపీ చేనేత రాష్ట్ర కార్యదర్శి జింకా చలపతి, రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రమణ కమతం కాటమయ్య, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కుళ్లాయప్ప రాజా పోతులయ్య విజయ్ కుమార్, చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి, వెంకటరమణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం ఆగదు

చేనేత కార్మికుల సమస్యలు తీర్చేంతవరకు మా పోరాటాలు ఆగవని ఏపీ చేనేత కార్మిక సంఘం కార్యదర్శి జింకా చలపతి, రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో సిపిఐ, సిపిఎం ప్రచార బేరి బహిరంగ సభలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పవర్లూమ్స్ మగ్గాలు రావడం వల్ల నేడు హ్యాండ్లూమ్ నే నమ్ముకున్న చేనేత కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత రిజర్వేషన్ యాక్ట్ చట్టమును పవర్ లూమ్స్ లో అమలు కాకపోవడం వలన చేనేత బ్రతుకులు అయోమయంగా మారాయని తెలిపారు. తూతూ మంత్రంగా హ్యాండ్లూమ్ అధికారులు రావడం, వెళ్లడం జరుగుతుందే గాని... చేనేతల సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కరించకపోవడం దారుణమన్నారు. ఇటీవలే చేనేత కార్మికులతో సమావేశం కావడం, తదుపరి చేనేత దీక్షలు చేయడంతో చేనేత కార్మికుల్లో కదలిక వచ్చిందని, చేనేత కార్మికులకు న్యాయం చేయాలన్న తపనతో హ్యాండ్లూమ్ అధికారులు దాడులను నిర్వహించడం సమంజసంగా ఉన్నా!! చర్యలు మాత్రం శూన్యమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి, వెంకటనారాయణ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు,మండలాల నాయకులు,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పరామర్శ

విశాలాంధ్ర-పరిగి: అనారోగ్య సమస్య వలన శస్త్ర చికిత్స చేయించుకున్న పరిగి మండలం కొడిగెనహళ్లి సర్పంచ్ శ్రీ రామప్పను ఎమ్మెల్యే శంకర్ నారాయణ సోదరుడు రవీంద్ర సర్పంచ్ స్వగృహానికి వెళ్లి నేడు పరామర్శించారు. సర్పంచ్ శ్రీరామప్ప ఆరోగ్య స్థితిని విచారించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో పరిగి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ఉన్నారు.

అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ కార్యాలయం నందు 5 రూపాయలకే 65వరోజులుగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పేదల కోసం భోజనం ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచులు సూర్యనారాయణ, ప్రసాద్, త్రివేంద్ర, మారుతి, వాసుదేవ రెడ్డి, ఆంజనేయులు, వెంకటేశులు,తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శితో చల్లా భేటీ

విశాలాంధ్ర -ముదిగుబ్బ: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తో మంగళవారం ముదిగుబ్బ మండల సిపిఐ కార్యదర్శి చల్లా శ్రీనివాసులు భేటీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం ధర్మవరం పట్టణంలో జరిగిన సీపీఐ ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా చల్లా శ్రీనివాసులు ముదిగుబ్బ మండలానికి సంబంధించిన పలు, విషయాలపై చర్చించుకున్నారు. రాష్ట్ర కార్యదర్శితో చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ ముదిగుబ్బ మండలంలో నెలకొన్న పలు దీర్ఘకాలిక సమస్యలను రాష్ట్రస్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మధు, కుళ్లాయప్ప, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మే నెల ఏడవ తేదీ యువర్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో చక్ర హాస్పిటల్, కర్నూల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం లో భాగంగా వాటి కరపత్రాలను మంగళవారం పట్టణంలోని స్వాతి క్లినిక్ నందు యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు వైకె. శ్రీనివాసులు, సుంకు సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా ఆపరేషన్లను అద్దాలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పుట్టపర్తి ఎయిర్పోర్ట్ లో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు.నేడు అనంతపురం జిల్లాలోని నార్పల మండల కేంద్రంలో జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో పాల్గొనేందు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టపర్తి విమానాశ్రయానికి ఉదయం 09:45 గంటలకు రావడం జరుగుతుందని, 10 గంటలకు పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి నార్పల మండల కేంద్రానికి వెళ్తారు. అలాగే మళ్ళీ తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 01:30 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం జరుగుతుందని, అనంతరం మధ్యాహ్నం 01:40 పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి గన్నవరం ఎయిర్పోర్ట్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్లడం జరుగుతుంది. అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రసాద్, పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ, ఎస్బి డీఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి, డిఎస్పీ, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో మంగళవారం నాడు ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలను అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాసులు ప్రత్యేక పూజలు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామానుజా చార్యుల వారికి ప్రాతఃకాల ఆరాధనలు, తదుపరి శ్రీవారి శేష వస్త్రము మహా నైవేద్య నివేదన చేశారు. అనంతరం అర్చకులు ఆదిశంకరాచార్యుల యొక్క జీవిత చరిత్రను భక్తులకు తెలియజేశారు.గొట్లురూ గ్రామంలో.... మండల పరిధిలోని గో ట్లురు గ్రామంలో గల త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు భక్తాదులు ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

ఘనంగా గ్రామోత్సవం

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని11వ వార్డ్ మోడల్ కాలనీలో వెలసిన కరిమారియమ్మ దేవస్థానంలో, పూజారి హంస వేణి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మంగళవారం జ్యోతులు అమ్మవారిగ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ సీట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. 11 వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి పదో వార్డ్ కౌన్సిలర్ పార్వతీ నాగరాజు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లాఅధ్యక్షుడు రవితేజ రెడ్డి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు శ్రీరాములు, దేవస్థాన కమిటీ సభ్యులు నిర్మల, శ్యామలమ్మ, లతాసుజాతమ్మ, అమృత, గోవిందరాజులు, ప్రసాద్, వంశీ, ఆది నారాయణ, అలివేలి, గిరి, శ్రీనివాసులు, మధు, వినయ్ పాల్గొన్నారు.

గౌరీగానిపల్లె జ్యోతులు మహెూత్సవం

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని గౌరిగానిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీసద్గురు కుశలానంద స్వామి వారి 31వ ఆరాధన మహెూత్సవంను పురస్కరించుకుని మంగళవారం ఉదయం మహిళలు జ్యోతులను మోసారు. ప్రతి ఇంటి నుండి జ్యోతిని వెలిగించుకుని గ్రామ నడిబొడ్డుకు చేరుకుని అక్కడి నుండి స్వామి వారి దేవాలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు శంకరప్ప, చెలిస్వామి, శ్రీరామప్ప, నాగరాజు, నారాయణస్వామి. బి. నారాయణప్ప, పి. నారాయణప్ప, హనుమంతరాయప్ప, జయరామప్ప, పాల్గొన్నారు.

మోడీని సాగనంపుదాం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు మంగళవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీ రాముల నేతృత్వంలో సిపిఐ కార్యకర్తలు పెనుకొండ నగర పంచాయతీ పురవీధుల గుండా ప్రజలందరినీ మేల్కొల్పు యాత్ర ప్రచార భేరి యాత్రను కొనసాగించారు. శ్రీరాములు మాట్లాడుతూ ప్రజల సంపదను కార్పొరేట్ సంస్థలకు కార్పొరేట్ దిగ్గజాలకు దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని సాగునంపదం, దేశాన్ని కాపాడుకుందాం, ప్రజా వ్యతిరేక నిరంకుశ , మతోన్మాద రాజకీయాల వల్ల భారతదేశము భ్రష్టు పట్టిందని కావున బిజెపి ప్రభుత్వం హయాంలో దళిత గిరిజన మైనారిటీ సంక్షేమలు లేకుండా బీదవాడు మరింత బీదవాడు అవుతున్నారు. కార్పొరేటర్ సంస్థలు మాత్రం రోజురోజుకు ఆదాయాలు పెంచుకుంటూ ధరలు విపరీతంగా పెంచుతూ ప్రజాసంక్షేమన్న విస్మరించి నిత్యావసర ధరలు పెట్రోలు, డీజిల్ వంటి ధరలు విపరీతంగా పెరిగి ప్రతి చిన్న పనికి విపరీతమైన ధరలు పెరిగిపోయి. సామాన్యుడు బతకడానికి భారమై అనేక ఇబ్బందులు గురవుతున్నారని, కావున ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతికటించుటకు ఈ పాదయాత్రలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నరసింహ, మల్లికార్జున, వెంకట లక్ష్మమ్మ అనేకమంది మహిళలు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజమే లక్ష్యంగా పని చేద్దాం

విశాలాంధ్ర - అగళి : మలేరియా రహిత సమాజమే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి వైద్యాధికారులు శివానంద, గాయత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం అగలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వరకు వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. దోమ కుట్టకూడదు దోమ పుట్టకూడదు, అరికడదాం అరికడదాం దోమల వ్యాప్తిని అరికడదాం అంటూ ప్ల కార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. మలేరియా వ్యాధి ఆడ ఎనాఫిలస్ దోమ కుట్టడం వలన వస్తుందని కాబట్టి అందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఇళ్లల్లో దోమతెరలు తప్పనిసరిగా వాడాలని తెలియజేశారు. విపరీతమైన చలి, జ్వరం, వాంతులు తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే స్థానిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. పి హెచ్ ఎన్ లక్ష్మీదేవి, సూపర్వైజర్ నర్సారెడ్డి, ఎం ఎల్ హెచ్ పి లు, ఏ ఎన్ ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ధర్మవరంటౌన్: మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీగా వెళ్లి ఆ వ్యాధి యొక్క లక్షణాలను మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్ తెలిపారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా తొలుత ర్యాలీని ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ పద్మలత, డిప్యూటీ డి ఎం ఎన్ హెచ్ ఓ శాల్మియా సాల్మన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యేన ఫిలిస్ అనే ఆడదోమ కాటువలన మలేరియా వ్యాధి వస్తుందని, మలేరియాలో నాలుగు రకాలుగా వ్యాధులు ఉన్నాయని వారు తెలిపారు వీటిలో రెండు రకాల జ్వరం నేడు మనదేశంలో వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

లేపాక్షి: ప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకుని లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యసిబ్బంది మంగళవారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. స్థానిక పిహెచ్సీ నుంచి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు దోమల నివారణ వలన కలిగే ఉపయోగాలు, ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి అత్యంత ప్రమాధికారి దోమ అని, ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలు దోమలు ద్వారానే సంభవిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓ హూస్సేనీ, ఎంపిహెచ్ ఈఓ సుందర్శన్ బాబు, ప్రసాద్. పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం డాక్టర్ రాజేంద్ర ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముదిగుబ్బ నందు అవగాహన కార్యక్రమము మరియు ర్యాలీ జరవడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ, మలేరియా డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గున్యా మొదలగు ప్రమాదకర వ్యాధులు దోమల ద్వారానే సంక్రమిస్తాయని తెలియజేశారు. ఈ ర్యాలీలో సిహెచ్ఓ సరస్వతమ్మ, హెచ్ ఈ ఓ రవీంద్రనాథ్, హెల్త్ సూపర్వైజర్స్ అబ్దుల్ రసూల్, వసంత కుమారి, విలేజ్ క్లినిక్ సి హెచ్ ఓ లు, హెల్త్ సెక్రటరీలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండల మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని పుర వీధులకుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దోమ కుట్టరాదు, దోమ పుట్ట రాదు, దోమతెర వాడండి, మలేరియా, డెంగ్యూ జ్వరాల నుండి దూరంగా ఉండండి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగాధర, పద్మావతి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, మలేరియా హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఎల్డబ్ల్యుఎస్ హరి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని బేవనహళ్లి పీహెచ్సీ నందు వైద్యాధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం తోపాటు ర్యాలీ ఘనంగా నిర్వహించారు. దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఫ్రైడే, డ్రైడే తప్పకుండా పాటించాలని వారు తెలియజేశారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, దోమలు రాకుండా వేపాకు పొగ వేసుకోవాలని, తమ ఇండ్ల యందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ మల్లప్ప, సర్పంచ్ ఆనంద్, మేల్ ఎం పి హెచ్ ఎ. జగదీష్, ఎమ్మెల్ హెచ్ పీ. మౌనిక, శాంతకుమారి, ఏఎన్ఎం లు లక్ష్మీ, రోజా, నారాయణమ్మ, ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

లేపాక్షి లో సినీ హీరో శ్రీకాంత్ దంపతులు

విశాలాంధ్ర-లేపాక్షి: సత్యసాయి జిల్లా లేపాక్షి దుర్గా వీరభద్రేశ్వర స్వాములు దేవాలయంలో సినీ హీరో శ్రీకాంత్ భార్య ఊహ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం దేవాలయాన్ని సందర్శించిన వారు దేవాలయ విశిష్టతను గైడ్ విరూపన్నతో అడిగి సున్నంగా తెలుసుకున్నా. అనంతరం గర్భగుడిలో పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు నరసింహ శర్మ, శ్రీనివాసులు నుంచి.తీర్థప్రసాదాలు ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. శ్రీకాంత్ రాకను తెలుసుకున్న స్థానికులు ఫోటోలు దిగడానికి పెద్ద ఎత్తున పోటీపడ్డారు.

పాతర్లపల్లిలో 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి'

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక పంచాయతీ పరిధి పాతర్ల పల్లి గ్రామంలో మంగళవారం పెనుగొండ నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు కే. లీలావతి, నాయకులు ఇంచార్జ్ కే నాగేంద్ర, కే నాగరాజు, చల్లశరత్, టి ఎన్ టి యు సి మండల కన్వీనర్ మురళి, పిపోతున్న, ఉప్పర రామకృష్ణ, కే శివ, చాకలి హనుమంతు, ఉప్పర రామంజి తదితరులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాల గురించి క్షుణ్ణంగా వివరించి ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే స్టికర్ లను ప్రదర్శించారు.

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని బేవనహళ్లి పీహెచ్సీ ని డిప్యూటీ డీ అండ్ యమ్ హెచ్ఓ మంజువాణి మంగళవారం ఆకస్మికంగా అతనికి నిర్వహించారు. ప్రసూతి గదిని, ఫార్మసీ ని పరిశీలించారు. పలు రికార్డులు తనిఖీ నిర్వహించి, వైద్య సిబ్బందికి తగు సూచనలు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి మంజునాథ్, ఎం పి హెచ్ సి ఓ మల్లప్ప తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.